# ఘటం నృత్యం

జాతర జరిగిందంటే ఘటం నృత్యం తప్పక ప్రదర్శిస్తారు. అసలు ఘట నృత్యం లేకుండా జాతరలు జరగవు. ఈ నృత్యం ఆంధ్ర దేశంలోని అన్ని పల్లెల్లో , అన్ని గ్రామాల్లో ఉంటుంది.

గొప్ప విశేషం ఏమిటి అంటే, ఈ ఘటం నృత్యానికి యే విధమయిన సహ సాహిత్యం ఉండదు. ఉదాహరణకి భామా కలాపం, భరతనాట్యం తీసుకున్నాము అనుకోండి. అవి ప్రదర్శిత మయినప్పుడు, సాహిత్యంతో కూడిన అభినయం తప్పక ఉంటుంది అని మీకు తెలిసిన సంగతే కదా.

కాని అలాంటిది ఈ ఘట నృత్యానికి ఉండదు. కేవలం మూకాభినయం తీరులో నెత్తి మీద పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించబడిన ఘటాన్ని ఎత్తుకుని మూగ తాండవం చేసే తీరుకే ఘట నృత్యం అని పేరు. ఇది చాలా భక్తి భావంతో , పరిపూర్ణ మయిన దైవభక్తితో ,దేవుని మీద నమ్మకంతో చేసే నృత్యం.

మా తాతగారు చెప్పిన వివరాల ప్రకారం అసలు ఈ ఘటం నెత్తి మీద పెట్టుకుని ఊరేగేవారు రజకులు (చాకలి) వారు. పూర్వం పల్లెల్లో పశువులకి కాని , మనుషులకి కాని రోగాలు వస్తే దేవతలకు ముడుపులు కట్టి మొక్కుకునేవాళ్ళుట. అలా మొక్కుకున్న కొన్ని రోజులకి జాతర జరిపి మొక్కులు తీర్చుకునేవారు అని మా తాతగారు చెప్పేవారు.

అలా మొక్కులు తీర్చుకునే సమయంలో ఉద్ధృతంగా , ఉత్తేజంగా తప్పెట్లతో కూడి ఎంతో లయబద్ధంగా చేసే నాట్యమే మన ఘట నృత్యం అని మనము అనుకోవచ్చు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మన పల్లె ప్రాంతాలు ఈ జాతరలకు దూరంగా జరిగిపోతున్న ఈ రోజుల్లో, ఘటం నృత్యం ఎన్ని రోజులు తన మనుగడని నిలబెట్టుకోగలదో కాలమే చెప్పాలి.

కాని మన వంతు సాయం మనం చేయగలిగితే మరుగున పడిపోతున్న ఈ అపూర్వమయిన కళాసంపద జీవం పోసుకోగలదని గుర్తు పెట్టుకుంటే అదే పదివేలు.

మీకు ఈ నృత్యం గురించి ఇంకా విశేష వివరాలు తెలిస్తే పంపించమని ప్రార్థన

మీ వంశీ

**Keywords: ghatam nrityam, ghatam nrutyam, ghata nrityam, jatara, panDugalu, panDagalu, Andhra dESa kaLalu, Andhra pradEsh samskruti, telugu sampradAyamulu**

[www.maganti.org](http://www.maganti.org)
Vamsi M Maganti
[contact@maganti.org](mailto:contact@maganti.org)



PDF created with pdfFactory trial version [www.pdffactory.com](http://www.pdffactory.com)